

6లో

జనం గుండెల్లో జలగం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -89 గురువారం 12 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..



- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11(జర్నలిస్ట్ వార్త):** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండి పడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటా యింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు.



# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు..

మిగతావి 2లో



# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్11(జర్నలిస్ట్ వార్త):** :దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా **మిగతాది 2లో...**



# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం



- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది **మిగతాది 2లో...**

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



**ములుగుజూన్11(జర్నలిస్ట్ వార్త):** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాలేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. **మిగతాది 2లో...**



# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

**హైదరాబాద్,జూన్11:**తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు

మిగతావి 2లో

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శినికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు:కెటిఆర్



**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు

మిగతావి 2లో

# పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండి పడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉంద న్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపా లని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**మిగతాది 2లో...**

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయ నేత: హరీష్ రావు

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** :హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

## కారును ఢీకొన్న బస్సు - ముగ్గురు వ్యక్తుల మృతి

**హైదరాబాద్,జూన్11(జర్నలిస్ట్ వార్త):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# కట్ల రంగారావు ను సన్మానించిన మిషన్ భగీరథ కార్మికులు

**వైరా/జూన్11(జర్నలిస్ట్ వార్త) :** వైరా మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీని నమ్ముకున్న నేతగా పేరు తెచ్చుకున్న కట్ల రంగారావు పిసిసి జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కట్ల రంగారావు నియామకం పట్ల మిషన్ భగీరథ కార్మికులు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంచారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరికి అత్యంత సన్నిహితులుగా ఉన్న కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీలో చిన్నతనం నుంచే పార్టీ నమ్ముకుని తన పార్టీ తనకు దైవంగా భావించాడు. పొంగులేటి సుధాకర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో తాను పార్టీని వీడిన కట్ల రంగారావు పార్టీని వీడకుండా మా రక్తం కాంగ్రెస్ రక్తం మా ప్రాణం కాంగ్రెస్ లోనే పోవాలని కాంగ్రెస్ పార్టీలోనే పది సంవత్సరాల



టిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేశారు. అలాంటి కట్ల రంగారావును గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయడంతో వైరాలో మిషన్ భగీరథ కార్మికులు ఘనంగా సన్మానించారు. బిఏ పూర్తి చేసిన కట్ల రంగారావు వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా యూత్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్, జిల్లా టెలికం అడ్వైజరి మెంబర్, వైరా మండల వైస్ ఎంపీపీగా, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీగా, నేషనల్ క్యూట్ బోర్డ్ మెంబర్, ఖమ్మం లోక్ సభ టాస్క్ ఫోర్స్ మెంబర్, ముషీరాబాద్ కోఆర్డినేటర్ గా, టిపిసిసి సెక్రెటరీగా కట్ల రంగారావు బాధితులు నిర్వహించారు.

**జనరల్ సెక్రెటరీ నియమించడం పట్ల కృతజ్ఞతలు**

కట్ల రంగారావును పిసిసి జనరల్ సెక్రెటరీగా నియమించటం పట్ల రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి కి రంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రేణుక చౌదరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టి పీసీసీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్, తో పాటు పలువురు కాంగ్రెస్ పెద్దలకు కట్ల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు. గుడిమల్ల జ్ఞానరత్నం. ఎస్.కె కాజాపీర్, మెరుగు హరికృష్ణ, అంతోటి ఆనందరావు, మల్లెబోయిన సైదులు, గొడ్ల నరసింహారావు, తోటకూర వీరబాబు, ధర్మపురి రవితేజ,మహ్మద్ అక్రమ్ తాళ్లూరి నవీన్, మిషన్ భగీరథ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

## - వంట ఏజెన్సీ సభ్యులు శుభ్రత పాటించాలి







**వర్ధన్నపేట/జూన్11(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్, వర్ధన్నపేట, ఇల్లంద కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ, రంగా అనిల్ కుమార్ లు అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున బుధవారం మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్ధన్నపేట ఇల్లంద కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసి హెచ్ వర్కర్స్, వంట ఏజెన్సీ నిర్వాహకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం మాత్రమే భోజనం తయారు చేయాలని అన్నారు. వంట వండే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వంట రూమ్, వంట పాత్రలు, కూరగాయలు బియ్యం శుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. మధ్యాహ్నం భోజనం లో ప్రతిరోజు ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సంవత్సరంలో ఒక్క ఏజెన్సీ మాత్రమే వంట నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు జలుబు దగ్గు జ్వరం వంటి అనారోగ్యంతో వంట చేయకూడదన్నారు. ప్రత్యామ్నాయంగా మరొకరిని ఏర్పాటు చేసుకొని వంట నిర్వహణ చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం కోసం ప్రత్యేకంగా ఒకరు ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని ప్రతిరోజు. లాగు రిజిస్టర్, టేస్ట్ రిజిస్టర్ రికార్డు నిర్వహణ తప్పకుండా నమోదు చేయడంతో పాటు వంట పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. స్టూడెంట్ ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ కు, లాగ్ రిజిస్టర్ కు వంట హాజరు నమోదుకు సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్, వేణు, బంద రమేష్, బ్యాలా బెట్రీస్, ప్రసన్న, ఎస్ రాజయ్య, గణేష్, సర్వర్ సుల్తానా, వంట ఏజెన్సీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు కాపాడండి

## -కలెక్టర్, డిఆర్ఓ కు ఫిర్యాదు చేసిన భాదితులు

**పర్వతగిరి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** మండలం కేంద్రానికి చెందిన స్థానిక రైతులు ఎలాంటి అనుమతుల్లేని దారిని మా పోలాల్లో నుండి తీస్తున్నారని మాకు ఇష్టం లేకుండా మమ్మల్ని బెదిరిస్తూ రాజకీయ ఒత్తిడికి గురిచేస్తూ వారి స్వలాభం కోసం లక్షల విలువైన మా భూములను పర్వతగిరి పట్టణ కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి తన భూమికి వెళ్లడానికి దారి ఉండాలని మా భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం జిల్లా కలెక్టర్ డిఆర్ఓ,ఆర్డీవోలకు ఫిర్యాదులు చేశారు. మా పట్టా బుక్కులు ఉన్న పొలాల్లో హిటాచి మిషన్ పెట్టి మాకు సమాచారం లేకుండా దారి పోసారని జిల్లా రెవెన్యూ అధికారిని విజయలక్ష్మితో భూమి యజమానులు అప్పని రవీందర్ సర్వేనెంబర్ 903,గరుగురాములు (గరుగుమల్లేష్) ,కుంచాల సోమయ్య సర్వే నెం 899, అప్పని మాధవ్ రావు సర్వే నెం:900/2 సంపత్ కుమార్ సర్వే నెం:900/1 లు



మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణీ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులకు సమాచారం లేకుండా సొంత పట్టా పొలాల నుండి బాట తీసే అధికారం ఎవరికి ఉండదని మీ పొలంలో ఎవరైనా దారులు తీస్తే వాటిని మళ్లీ పంట పొలాలుగా చేసుకోవచ్చని మిమ్మల్ని ఎవరైనా ఇబ్బందికి గురి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సంబంధిత విషయమై పూర్తి విచారణ చేసి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. గతంలో స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామికి ఫిర్యాదు చేయగా సంబంధిత భూముల వద్దకు వచ్చి పరిశీలించి పంట పొలాలకు చెందిన మ్యాపులను పరిశీలించి నడకదారి మాత్రమే ఉంటుందని రైతులకు ఇష్టం ఉంటేనే దారిని వేయాలి లేదు అంటే నష్టపరిహారం కింద భూమికి ధర కట్టి ఇవ్వాలి అని మీరందరూ కూర్చొని మాట్లాడుకొని భూములు కోల్పోయే రైతులకు లాస్ కాకుండా చూడాలని చెప్పినా కానీ వినకుండా రాజకీయ పలుకుబడి చుపిస్తూ ఇష్టం ఉన్నట్లు చేస్తున్నారని, మా భూమిలో నుంచి దారి తీస్తే మాకు చావే శరణ్యం అని భూమి యజమానులు వాపోతున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల పొలాల నుండి భూములు కోల్పోకుండా వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరుపుకోవాలి

## - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

**భూపాలపల్లి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరుపుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు.బుధవారం ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ పండగ వాతావరణంలో పాఠశాల లను పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు. ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు.విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే కచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలల పున ప్రారంభం అవుతున్నందున నేడు జూన్ 12 గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు



అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడిబాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును విద్యా శాఖ యాప్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశాలను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# శ్రీనివాస్ రెడ్డి కలసిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** దుబాయ్ పర్యటనను ముగించుకొని ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నీ బుధవారం బి ఆర్ ఎస్ నాయకులు హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యాలయంలో మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,కర్ర రవీందర్ రెడ్డి,గజావెల్లి ప్రసాద్,గాదె రవీందర్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి, ఉపేందర్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, ఎండీ యూసఫ్, సంపత్ రావు, బట్టు వీరు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి



**రాయపర్తి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు సత్తా చాటాలని గ్రామ కోఆర్డినేటర్ ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గబ్బేట బాబు, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లేంగుల నర్సయ్య, చిర్ర మల్లయ్య,బొమ్మెర కళ్యాణ్,యాదగిరి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు




**పర్వతగిరి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** కాలేశ్వరం కమిషన్ ఎదుట హాజరవుతున్న కేసీఆర్ కి మద్దతుగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి హైదరాబాదు వెళ్తున్న పర్వతగిరి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులను బుధవారంపోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం ప్రజాస్వామ్యంలో తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ పాలనని మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. అరెస్టు అయిన వారిలో జిల్లా మాజీ రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచులు సంపెల్లి పరమేశ్వర రావు, అమడగని రాజు, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్ బానోత్ వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ దర్నజు దేవరాజు,భూక్యా వీరన్న మండల ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్, జంగిలి యాకయ్య,మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, మండల నాయకులు నాగుల బాబు, చీదురు తిరుపతి,నీరటి సదానందం, దాడి సదానందం, పట్టపురం వెంకటరాజు,ముదురుకోల రాజు, పిట్టల రాజు, చిర్ర సునీల్ యూత్ నాయకులు బోట్ల శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్, ఇస్లావత్ హరీష్ తదితరులు ఉన్నారు.

# బిజెపి మండల కమిటి ఎన్నిక



**రాయపర్తి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ అన్న ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో బిజెపి మండల కమిటీని బుధవారం నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.మండల ప్రధాన కార్యదర్శులుగా మందపురి రాజు,నిమ్మల అనిల్,ఉపాధ్యక్షులుగా పెద్దోజు వీరబ్రహ్మం,గోరెంట్ల ప్రభాకర్,మునావత్ భద్ర నాయక్,చిర్ర నాగరాజు,కార్యదర్శులుగా చిర్ర శరత్,మందపురి రాజశేఖర్,కొండా అశోక్,కర్ర వాణి రెడ్డి,కోశాధికారిగా బుర్గు శిరీష ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి గౌడ్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ కుమార్,బీజేవైఎం వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాపాక ప్రశాంత్,బీజేవైఎం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,బీజేవైఎం మండల అధ్యక్షుడు మంచాల సుమన్,బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్,యువమోర్చా నాయకులు వాసం ప్రశాంత్,రసాల రాకేష్,సౌద సురేష్,నేతావత్ నరేష్, రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భూభారతి సదస్సు

## -భూ సమస్యలు పరిష్కారం నిరంతర ప్రక్రియ -తహసిల్దార్ కోమి




**వేలేరు/జూన్ 12(జర్నలిస్ట్ వార్త):** భూభారతి భూసమస్యల పరిష్కారం నిరంతర ప్రక్రియ అని వేలేరు మండల తహసిల్దార్ హెచ్ కోమి అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి ముగింపు సదస్సు కార్యక్ర మంలోభాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటివరకు నిర్వహించిన భూభారతి సదస్సులలో రైతుల నుండి దాదాపుగా 742 దరకాస్థులను స్వీకరించడం జరిగిందని తెలుపుతూ భూభారతి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని భూసమస్యల పరిష్కారం నిరంతరం కొనసాగుతోందని తెలుపుతూ భూభారతి సదస్సులో దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించిన దరఖాస్థుల పరిశీలన అనంతరం విడుతల వారిగా భూసమస్యలను జరుగుతోందని అన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి వేణుగోపాల్,సీనియర్ సహాయకులు హేమనాయక్, మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాండవుల సురేందర్,మండల సర్వేయర్ కవిత,అసిస్టెంట్ రోహన్,రవీందర్,రమేష్, నరసింహులు పోలీసు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు
# పారదర్శకమైన సేవలు అందించాలి
### -ఈడీఎం శ్రీకాంత్



**భూపాలపల్లి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని ఈడీఎం శ్రీకాంత్ అన్నారు. బుధవారం చిట్యాల మండలంలో మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట



**నర్సంపేట/జూన్11( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణలో నర్సంపేట -4 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో మామిడి ఆకులు, బెలూన్ లతో తోరణాలు ఏర్పాటు చేసి, ముగ్గులు వేసి పండగ వాతావరణం తో అంగన్వాడీ టీచర్లు,ఆయా తల్లులకు పిల్లలకు స్వాగతం పలికారు. అనంతరం నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ మధురిమ , ఎం ఈ ఓ సారయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రం లో పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లలు శారీరక,మానసిక, మేధో వికాసాన్ని పెంపొందించుకుంటారని ఎలాంటి ఖర్చు లేకుండా అంగన్వాడి కేంద్రం లో నమోదు చేసిన వెంటనే ఆటపాటల ద్వారా, ఆంగ్ల మాంద్యమంలో విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యతో పాటు ఒక పూట భోజనం, గుడ్డు,స్నాక్స్ ఇస్తున్నామని తెలిపారు. రామాలయం పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారనితెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరములు పూర్తయిన వారిని ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తున్నారనిగుర్తు చేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యాని తో భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ శోభ రాణి, మాజీమున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, మాజీ వార్డు సభ్యురాలు తక్కలపల్లి ఉమ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండీ గౌసియా, ఆయా సునీత, విజయ, ఎస్ ఎల్ ఎఫ్. అధ్యక్షురాలు భాగ్య, ఏ ఎల్ ఎం ఎస్సి కమిటీ సభ్యులు చంకేషి అనిత, చార్ల మౌనిక, బూస ప్రవళిక,గొర్రె శివాని, ఆర్ పి మాధవి, రజిత,ఉమ,ఆశకార్యకర్తలు రమ, జమున,తల్లులు దివ్య, శిరీష, మౌనిక, మానస, సౌమ్య, జ్యోతి, శోభ,సుమలత, లావణ్య,వజ్రమ్మ, రాజ,పద్మ, శాంత,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడి సొంతింటి కలను
# నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం






### - ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి టేకుమట్ల/జూన్11(జర్నలిస్ట్ వార్త):** పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టేకుమట్ల మండల కేంద్రంతో పాటు సుబ్బక్కపల్లి, అంకుషాపూర్, రామకృష్ణాపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రాఘవాపూర్, రామకృష్ణాపూర్(వీ), వెంకట్రావుపల్లి(బీ), ఎంపేడు, వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఆరెపల్లి, దుబ్యాల, రాఘవరెడ్డిపేట గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ముందుగా ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామమైన టేకుమట్ల లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న మాచర్ల సంధ్య - రాజేష్ లకు చెందిన నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వెంకట్రావ్ పల్లి(బీ) గ్రామంలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గరిమిళ్లపల్లి, వెలిశాల గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. సుబ్బక్కపల్లి, పంగిడిపల్లిలో అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పంగిడిపల్లిలో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. టేకుమట్ల మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంగిడిపల్లి గ్రామంలోని అంగన్వాడి - 2 సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్



బిర్యానీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పిల్లలకు ఎమ్మెల్యే ఎగ్ బిర్యానీ ని వడ్డించారు. అంతకుముందు సుబ్బక్కపల్లి గ్రామంలో అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యానీలను ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. చిన్నారులకే కాకుండా గర్భిణీలు, బాలింతలకు కూడా మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# రాష్ట్రానికే వరంగల్ జిల్లా స్నేహ సంఘాలు ఆదర్శం






**వరంగల్/జూన్11(జర్నలిస్ట్ వార్త):** కౌమర దశ బాలికల సాధికారత కోసం యూనిసెఫ్ సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాల బాలికలకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించుటలో వరంగల్ జిల్లా రాష్ట్రానికే ఆదర్శమని ఇక్కడి స్నేహ సంఘాల పనితీరు చాలా అద్భుతమని దక్షిణ భారతదేశ యునిసెఫ్ చీఫ్ డాక్టర్ జలాలం తపస్సే ప్రశంసించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సలహాలు సూచనల మేరకు డిఆర్డిఓ కౌసల్యాదేవి నిరంతర పర్యవేక్షణలో 02 మే 2025 నుండి ఈ నెల 10 వరకు నిర్వహించిన వేసవి సెలవుల ముగింపు వేడుకలు బుధవారం జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఈ వేసవి సెలవుల ముగింపు కార్యక్రమానికి యూనిసెఫ్ అధికారుల బృందంతో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సెర్ప్ జెండర్ డైరెక్టర్ జమున




డిఆర్డిఓ కంసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని స్నేహ సంఘాల బాలికలతో మాట్లాడారు. స్నేహ సంఘాల పనితీరును వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ శిబిరం వల్ల కలిగిన ప్రయోజనాలు ఎలా ఉన్నాయని బాలికలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. బాలికలు మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానత్వం కలిగి ఉండాలని, బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మొదలగు సైబర్ నేరాల బారిన పడకుండా, మానవ అక్రమ రవాణా నిర్మూలనకై బాలిక రక్షణ చట్టాలు తెలుసుకున్నామని అంతేకాకుండా ఆటపాటలతో వేసవి శిక్షణ శిబిరాన్ని చాలా ఉత్సాహభరితంగా గడిపామని బాలికలు చెప్పడం పట్ల అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట నర్సంపేట వర్ధన్నపేట నెక్కొండ రాయపర్తి సంగం గీసుకొండ మొదలగు మండలాల్లో స్నేహ సంఘాల నిర్వహణకు బాగుందన అందుకు ఏపీఎం, సీసీ, వివో ఏల అందరి సమన్వయ సహకారంతోనే స్నేహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించారు. వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో స్కూల్ టాపర్గా నిలిచిన బాలికలకు, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ర్యాంకులు సాధించిన బాలికలను శాలువులతో ఘనంగా సత్కరించడం జరిగింది. బాలికలకు ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు.

# సుధాకర్ ను అభినందించిన కలెక్టర్




**కల్లూరు/జూన్11(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లావ్యాప్తంగా స్వచ్ఛంద బడిబాట ప్రచార బైక్ యాత్ర చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దంతాల సుధాకర్ ను బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. మండల పరిధిలోని ఓబుల్ రావు బంజరు ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభించడానికి వచ్చిన కలెక్టర్ సుధాకర్ బడిబాట బైక్ వద్దకు వచ్చి మండలంలో విద్యార్థుల సంఖ్య పెంచుటకు స్వచందగా ప్రచారం చేస్తున్న సుధాకర్ను అభినందించారు.

# ధర్మసాగర్ లో బడిబాట ర్యాలీ






**ధర్మసాగర్/జూన్11 (జర్నలిస్టు వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మ ప్రకాష్, స్వర్ణలత భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు , విద్యార్థులు సమిష్టిగా ధర్మసాగర్ గ్రామ ప్రధాన వీధులలో బడిబాట ర్యాలీ నిర్వహించారు . ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాల ద్వారా, గుణాత్మక విద్య విద్యార్థులకు అందే విషయాన్ని ప్లే కార్డులతో చేసిన ప్రదర్శన గ్రామ ప్రజలను ఆకట్టుకున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లయితే మంచి విద్యను పిల్లలకు అందివ్వగలమనే హామీని ధర్మసాగర్ గ్రామ తల్లిదండ్రులకు ,సమాజానికి తెలపడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను తమకు దగ్గరలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చేర్పించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండే పాఠశాలలు ప్రారంభం



**సత్తుపల్లి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ లో నేటి నుండి పాఠశాలలు పునంప్రారంభం కానున్నాయి. సుమారు 50రోజులు సెలవులు ముగిశాయి, విద్యార్దులు సెలవులు పూర్తి కావడం తో పాఠశాల కు వెళ్ళడం కోసం స్కూల్ బ్యాగ్ లు, యూనిఫాం, లు సిద్ధం చేసుకోవడం లో నిమగ్నం అయ్యారు. ప్రభుత్వ పాఠశాల లో పుస్తకాలు రావడం జరిగిందని తెలిపారు. రేపటి నుండి స్కూల్స్ ప్రారంభం కానుండడంతో తల్లిదండ్రులు పాఠశాలల లో పిల్లలకు అడ్మిషన్ ల కోసం తిరగడం కనిపించింది, ఇక ప్రైవేట్ పాఠశాలలో ఫీజు ల మోత మొదలైంది. అందినకాడికి అడ్మిషన్ ఫీజ్ అని, స్కూల్ ఫీజ్ అని ఇంకా ఇతరత్రా ఫీజ్ లని అందినకాడికి దండుకుంటున్నారు. ఈ సారి గౌర్నమెంట్ స్కూల్ టీచర్స్ కూడా అడ్మిషన్ల కోసం ప్రతి ఊరూ తిరగడం కనిపించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు గురువారం నుండి తెరుచుకొనున్నాయి. ప్రైమరీ స్కూల్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాల లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4-15 గంటల వరకు నడుస్తాయి అని విద్యాశాఖ పేర్కొంది.

## ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను
# శుభ్రంగా ఉంచడం స్కావెంజర్ల బాధ్యత



**ధర్మసాగర్/జూన్11(జర్నలిస్ట్ వార్త):** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని 18 ప్రాథమిక , ఉన్నత పాఠశాలల పాఠశాలల్లో గౌరవ వేతనంతో పనిచేస్తున్న స్కావెంజర్ల శిక్షణ శిబిరం స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. విషయ నిపుణులు ఉపాధ్యాయులు శ్యాంసుందర్ పాఠశాల గదులు, వరండాలు ఆట స్థలం, మొదలుకొని టాయిలెట్స్ వరకు పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచడంలో స్కావెంజర్లు పోషించాల్సిన పాత్ర గురించి విపులంగా వివరించారు. శిక్షణలో పాల్గొన్న స్కావెంజర్స్ పాఠశాల గదులు, పరిసరాలు, టాయిలెట్లు ప్రయోగాత్మకంగా శుభ్రపరిచే మెలకువలను అందుకు ఉపయోగించాల్సిన శాస్త్రీయ సామాగ్రిని గూర్చి ఈ కార్యశాలలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ ,పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### బాలాజీ చిత్రపటానికి పూలమాల
## వేసిన బిజెపి నాయకులు



**తల్లాడ/జూన్11(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అంజనాపురం వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా గిరిజన నాయకులు తేజావత్ బాలాజీ నాయక్ అకాలమరణం చెందిన విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి మనోధైర్యం కల్పించడం జరిగింది. మండల కేంద్రం లో ఒక బలమైన నాయకులను కోల్పోవటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా నాయకులు వీరవెల్లిరాజేష్, ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ ప్రధాన కార్యదర్శి పాలేపు రాము మరియు తల్లాడ మండల నాయకులు పాల్గొన్నారు.

## కాలువకు హద్దులు నిర్ణయించాలి



**పర్వతగిరి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని రిజర్వాయర్ కాలువకు హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్ ఆదేశించారు. బుధవారం పర్వతగిరి గ్రామంలో ని పెద్ద చెరువు కాలువను పరిశీలన చేసినారు. ఇట్టి కాలువకు త్వరలోనే హద్దులు ఏర్పాటు చేయుటకు సంబంధిత డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ కు ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి పాల్గొన్నారు.

## భూమిని అప్పగించాలని వినతి



**పర్వతగిరి/జూన్11(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కల్లెడ లో 2010లో అప్పటి ప్రభుత్వం ఎల్పీఎస్ కింద భూమిలేని నిరుపేద దళిత మహిళలకు 22 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసిందని, ఇట్టి భూమిలో సుమారు నాలుగు ఎకరాలు నకిలీ దస్తావేజులు సృష్టించి ఓ మహిళ పేరుమీదకి పట్టా చేయించుకుని అట్టి భూమిని స్థానికులకు విక్రయించారని గ్రామానికి చెందిన ఎస్సీలు తక్కల్లపల్లి చంద్రమ్మ, తక్కలపల్లి కొమరమ్మ, నక్క లక్ష్మణ్, తక్కలపల్లి రాజు, పసుల రవి, దాసరి రేణుక, నక్కరాజు, చినపాక బాబు, నక్క రాములు, వీరస్వామి, వెంకటయ్య తదితరులు బుధవారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. విచారణ నిర్వహించి అట్టి భూమిని తిరిగి ఎస్సి నిరుపేద మహిళలకు అప్పగించాలని తహసిల్దార్ ను వారు కోరారు.

# డ్రైనేజీ సమస్య తీర్చేది
# ఎవరు, ఎప్పుడు?



**తల్లాడ/జూన్11(జర్నలిస్ట్ వార్త):**దతల్లాడ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది ఎటు చూసినా డ్రైనేజీ లేక చిన్నపాటి వర్షానికి సైతం మురికి నీరు వీధుల్లో ప్రవహిస్తూనే ఉంటుంది చెత్త కుప్పలు అయితే గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తూ ఉంటున్నాయి దీంతో నిత్యం ప్రజలకు దుర్వాసనతో రోగాలతో ఇబ్బందులు పడుతూ పట్టించుకోనే వారు లేరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట/జూన్11(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్ఫాం కంపెనీ తరపున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్ లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్నామయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జీఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది.

## నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు

**మధిర/జూన్11(జర్నలిస్ట్ వార్త):** నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏ డి ఏ శ్రీ విజయ చంద్ర అన్నారు. బుధవారం మధిర మండలంలోని విత్తన దుకాణాల్ని తనిఖీ చేసిన మధిర ఏ డి ఏ శ్రీ విజయ చంద్ర విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని సూచించారు. తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని చెప్పారు. విత్తనాలు కొన్న రైతులందరూ తప్పనిసరిగా బిల్ తీసుకొని వారి వద్ద సీజన్ ముగిసే వరకు ఉంచుకోవాలని తెలిపారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాల కొనుగోలు చేయాలని, ఎవరైనా లూస్ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి తెలియజేయమన్నారు బీటీ త్రీ విత్తనాలు వాడక నిషేధించడం జరిగింది అటువంటి విత్తనాలు ఎవరైనా వాడుతున్న అమ్ముతున్న అటువంటి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ఆఫీసర్ సాయి దీక్షిత్ పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం బ్యూరో/జూన్11(జర్నలిస్టు వార్త):** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

## గుడిసె.వాసులకు పట్టాలు పక్కా గృహాలు కట్టివ్వాలి

### -పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి



**నర్సంపేట/జూన్11(జర్నలిస్ట్ వార్త):** గుడిసె.వాసులకు పట్టాలు పక్కా గృహాలు కట్టివ్వాలని పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కోరారు. బుధవారం నర్సంపేట సిపిఐ కాలనీ మాదన్నపేట రోడ్డు కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కాలినీవాసులు ఎమ్మెల్యే ని త్రాగునీ రు రోడ్లు డ్రైనేజీలు కరెంటు సమస్య పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టివ్వాలని ఎమ్మెల్యే ని పంజాల రమేష్ కోరగా వారు స్పందిస్తూ తప్పకుండా సిపిఐ కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తానని మీకు ఏ సమస్య ఉన్నా మాకు తెలియజేయండి మీ సమస్యల పరిష్కారం కోసమే మా ప్రభుత్వం ఉందని నిలువ లేని నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కట్టివాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దానిలో భాగంగానే నర్సంపేట నియోజకవర్గంలో 5000 ఇళ్లకు పైగా కట్టి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే సిపిఐ కాలనీ వాసులకు ఇళ్లపట్టాలి ఇప్పించి పక్క గృహాలు కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాలనీ కార్యదర్శి గడ్డం నాగరాజు సహాయ కార్యదర్శి పిట్టల సతీషు మహిళా సంఘం నాయకులు చెట్టే మమత అరుణ సరిత భవాని శ్రీలత యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య

### నమ్మకం ఉంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలి - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**కల్లూరు/జూన్11(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని, దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని, దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయులకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహారీ గోడ, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని, వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం రూ,10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.

అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంత మంది విద్యార్థులు అంగన్వాడీ కి వస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని, అంగన్వాడీకి కావలసిన సౌకర్యాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, ఎంపీడీఓ ఎం.ఈ.ఓ. సి.డి.పి.ఓ. సి.హెచ్, సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లు పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో ప్రజలతో ముఖాముఖి సమావేశం పాల్గొన్న మంత్రి కొండా సురేఖ,

### నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా






**హైదరాబాద్/జూన్11(జర్నలిస్ట్ వార్త):** గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి వీలుగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో అటవీ పర్యావరణం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మువ్వా విజయబాబు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ , డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వివిధ జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించడం, సమస్యలను సంబంధిత అధికారులకు నేరుగా ఫోన్ చేసి పరిష్కారానికి కృషిచేశారు.

# జనం గుండెల్లో జలగం



## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది జలగం
## నేడు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27వ వర్ధంతి



కల్లూరు/ జూన్11(జర్నలిస్ట్ వార్త):

**సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి వ్యాపార రంగంలో అడుగుపెట్టిన ఆయన పెరిగింది రాజకీయ రణరంగంలో అనేక ఒడిదుడుకులు, ఓటములు ఎదురైనా వెనక అడుగు వేయలేదు. కష్టాలు, కన్నీళ్లు అవమానాలు ఎదురైనా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానంతో కార్యకర్తల కష్టంతో నాయకుల కృషితో స్వీయ నిర్ణయాలతో ఆయన అధిరోహించిన శిఖరాలు ఎన్నో...ఎన్నెన్నో...ప్రజా సమస్యల పరిష్కారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో అధికారుల సహకారంతో ప్రజల హృదయాల్లో గుర్తుండే విధంగా చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నీటి ప్రాజెక్టులు, పరిశ్రమ స్థాపనలు, యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం ఎన్నెన్నో అమలుచేసిన చిరస్మరణీయుడు ఆయనే ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు. జలగం వెంగళరావు 27వ వర్ధంతి**

### జలగం బాల్యం విద్యాభ్యాసం

శ్రీకాకుళం జిల్లా రాజం దగ్గర సోపేరు లో 1922 మే 4వ తేదీన మాతామహుల ఇంట జలగం వెంగళరావు జన్మించారు. తండ్రి కృష్ణాజిల్లాలోని జమీందారు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. జలగం వెంగళరావుకు రామారావు, కొండలరావు ఇద్దరు సోదరులు, సత్యవతమ్మ, తాయారమ్మ సోదరీమణులు. తండ్రి ఉద్యోగం చేస్తున్న కేసరపల్లిలో బాల్యం గడపడంతో పాటు ప్రాథమిక విద్యను పూర్తి చేసి గన్నవరం తాలూకా హై స్కూల్ నందు ఎస్ఎస్ఎల్సి ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో భారత దేశ ఉధృతంగా ఉద్యమిస్తున్న రోజులు. ఆ సమయంలోనే జలగం భావి జీవితానికి మంచి పునాదులు పడ్డాయి.

### స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తి

స్వాతంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది ప్రజలు దేశవ్యాప్తంగా చరసాలలో మగ్గుతున్నారు. స్వాతంత్ర ఉద్యమ విషయాలను విజయవాడ కేంద్రంగా పత్రికల్లో పుస్తకంలో వస్తున్న వార్తలతో పాటు ఇంక్విలాల్ జిందాబాద్ అనే నినాదం జలగం వెంగళరావుని ఉద్యమం వైపు ఆకర్షించింది. ఈ క్రమంలో కృష్ణాజిల్లా మాధవరానికి చెందిన వెలుగులేటి మాధవరావు కుమార్తె మంగాయమ్మతో వివాహం జరిగింది. వివాహ బంధం వెంగళరావు జీవితాన్ని మలుపు తిప్పింది. మామతో కలిసి బయ్యనిగూడెం గ్రామం లో భూములు కొనుగోలు చేసుకుని ఒకపక్క వ్యవసాయం చేస్తూ వ్యాపారం చేశారు. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ సంస్థ ఏర్పడింది. ఆ సంస్థలో జలగం వెంగళరావు 22 సంవత్సరాల వయసులోనే చేరి ఒక ప్రక్క వ్యవసాయం మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలను సమీకరించి గ్రామాలలో దౌర్జన్యాలు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పనిచేస్తూ రాణించారు. ఆ తరుణంలో నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రద్దు చేయడంతో 1930లో తెలంగాణలోని అన్ని జిల్లాలలో నాయకులందరూ సమావేశమై ఆంధ్ర మహాసభ ద్వారా నిజాం కు వ్యతిరేకంగా పనిచేశారు. 1947 ఆగస్టు 10వ తేదీన దేశం మొత్తం స్వాతంత్రం సాధించిన నిజాం, మరికొన్ని సంస్థలు విముక్తికి నోచుకోలేదు. తిరువూరు కేంద్రంగా చింతలపూడి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా నిజాముకు వ్యతిరేకంగా జలగం వెంగళరావు పనిచేశారు. 1948వ సంవత్సరంలో చింతలపూడి వద్ద కొంతమంది కార్యకర్తలను జలగం వెంగళరావుని రజాకార్లు అరెస్టు చేసి ఏలూరు సబ్ జైల్లో 15 రోజులు నిర్బంధించారు. సెప్టెంబర్ 17న నిజాం సంస్థానం స్వతంత్ర భారతదేశంలో కలిసిన సమయంలో జిల్లాలోని ఒక ప్రజా నాయకుడుగా జలగం వెంగళరావు ఎదిగారు.

### జలగం రాజకీయ ప్రస్థానం

1952లో వేంసూరు నియోజకవర్గము నుండి స్వతంత్ర అభివృద్ధిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓపిక చెందారు. 1957 వ సంవత్సరంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై అప్పుడు జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేశారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా ప్రత్యేక ఏర్పాటు కాక మొట్టమొదటి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఆయన ఎన్నికయ్యారు. 1962వ సంవత్సరంలో రాష్ట్ర శాసనసభకు వేంసూరు నియోజకవర్గం నుండి జనగాం వెంగళరావు విజయం సాధించి జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1963 లో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. 1969 జూలైలో కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో హోం మంత్రిగా లా అండ్ ఆర్డర్ తో నియమించబడ్డారు. ఆకారంలో పోలీస్ అభివృద్ధికి చర్యలు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. 1972లో శాసనసభ ఎన్నికల్లో వేంసూరు నుండి విజయం సాధించి పీవీ నరసింహారావు మంత్రివర్గంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. ఇందిరా గాంధీ నిర్ణయం మేరకు 11 మాసాల రాష్ట్రపతి పాలన అనంతరం రాజకీయ అనుభవం, ప్రజాబలం గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1977 వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్ర బిడ్డగా పుట్టి మెట్టినిల్లు తెలంగాణ నాయకుడుగా ఉభయ ప్రాంతాల వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జలగం వెంగళరావు రాజకీయాలలో చెరగని ముద్రను వేశారు. ఆంధ్ర, తెలంగాణ రాయలసీమ ప్రాంతాల తాగు సాగు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధి విద్యుత్ ఉత్పాదనను పెంచారు. జల విద్యుత్ కేంద్రాలను కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి పారిశ్రామిక అవసరాలు తీర్చి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేశారు. రైల్వే మరమ్మత్తుల కర్మగారని నిర్మించారు, సింగరేణి క్యారీల్లో బొగ్గు ఉత్పత్తిని పెంచి కేంద్రం చేతులకు పోకుండా సింగరేణి సంస్థను కాపాడారు. దేశానికి తలమానిక మైన మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ద్వారా విదేశీ మారకద్రవ్యం లభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక కళాశాలలు ఏర్పాటు చేసి నాగార్జున వరంగల్ కాకతీయ, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీలు ఏర్పాటుచేసి విద్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 1986లో కేంద్ర మంత్రిగా రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో చేరి ఔషధారణ తయారు చేసే ఫార్మా కంపెనీలో నెలకొల్పారు. రాజకీయంలో పూర్తి అనుభవం సాధించిన జలగం వెంకటరావు పాలన అనుభవంతో కీలక భూమికను పోషించడమే కాకుండా పరిపాలన దక్షత కలిగిన నాయకుడిగా ప్రజల నాయకుల విశ్వాసాన్ని చూరగొన్నారు.

### జలగం కుమారులు తండ్రి బాటలోనే...

జలగం వెంగళరావు పెద్ద కుమారుడు జలగం ప్రసాద్ రావు జిల్లా కోపరేటివ్ బ్యాంకు చైర్మన్గా, రెండు పర్యాయలు సత్తుపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి నేదురమల్లి జనార్ధన్ రెడ్డి మంత్రివర్గంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. చిన్న కుమారుడు జలగం వెంకటరావు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఒకసారి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించి తండ్రి బాటలోనే నడిచారు. ఖమ్మం జిల్లా నుండి రాజకీయాలు నడిపిన వెంగళరావు కుటుంబం 6 దశబ్దాలుగా జిల్లాలో, రాష్ట్రంలో, కేంద్రంలో నిరాటంగాకంగా, నిజాయితీగా, ప్రజలకు అండగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు. జలగం వెంగళరావు ప్రజల విశ్వాసంతో నమ్మకమైన ప్రజానాయకుడిగా వెలుగొందారు. నాగార్జునసాగర్ నీళ్లలో నా నీడ కనబడుద్ది... తినే పళ్లెంలో వెంగళరావు బొమ్మ కనబడుతుంది అని ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు జలగం వెంగళరావు. ప్రజలు నన్ను నాయకుడుగా నిలబెట్టారు... వారి పనులు పూర్తి చేస్తాను అని ప్రజలకు మనోధైర్యాన్ని కలిగించిన నాయకుడే జలగం వెంగళరావు. పరిపాలన దక్షుడు, నిరంతర శ్రమజీవి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపన పడిన వ్యక్తి జలగం వెంగళరావు నేటి తరం నాయకులకు ఆదర్శవంతుడు. జూన్ 12వ తేదీన హైదరాబాదులోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. నేడు ఆయన27 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిద్దాం

---

## ప్రధానితో భేటీ కావాలంటే కరోనా టెస్ట్

న్యూఢిల్లీ: దేశంలో కొవిడ్ మహమ్మారి రోజురోజుకూ వ్యాపిస్తోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ అ ధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ బు ధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్ర స్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7121 కి చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2223 యాక్టివ్ కేసులుండగా, గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థా నాల్లో ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.కరో నా కొత్త వేరియంట్పై భయాందోళనలు అవసరం లేదని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల ని అధికారులు సూచించారు. డేటా బోర్డు లో వెల్లడించిన సమాచారం ప్రకారం%ూ% దేశంలో మొత్తం 7121 కేసులు ఉండగా, కేరళలో అత్యధికంగా 2223 కే సులు నమోదయ్యాయి.గుజరాత్ 1223, ఢిల్లీ 757, పశ్చిమబెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459, ఉత్తరప్రదేశ్ 229, తమిళనాడు 204,రాజస్థాన్138,హర్యా నా125,ఎపి72, మధ్యప్రదేశ్ 65, మహారాష్ట్ర 615, ఛత్తీస్‌గఢ్ 48, బీహార్ 47, ఒడిశా41,సిక్కిం,పంజాబ్‌లలో33కేసులు, తెలంగాణ11 పుదుచ్చేరి,ఝూర?ండ్ ల్లో చెరో 10కేసులు, జమ్ముకశ్మీర్ 9, అ స్సాం, గోవాల్లో 6, చండీగఢ్ , ఉత్తరాఖండ్ 3, హిమాచల్‌ప్రదేశ్ 2,మణిపుర, త్రిపుర చెరో కేసు నమోదయ్యాయి.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత
# ఆందోళనలో తల్లిదండ్రులు

హైదరాబాద్:**జూన్11(జర్నలిస్ట్ వార్త):**
జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్



స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉన్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

### శ్రీలీల కోసం మంత్రి స్పీచ్‌కి బ్రేక్..
## సీనియర్ యాంకర్‌పై నెటిజన్ల ఆగ్రహం



హైదరాబాద్:**జూన్11(జర్నలిస్ట్ వార్త):**
సాధారణంగా ఏదైనా కార్యక్రమం జరుగుతుందంటే.. దాన్ని నిర్వహించడంలో యాంకర్ కీలక పాత్ర పోషిస్తారు. కార్యక్రమానికి హాజరైన వాళ్లు ఎవరు నొప్పించుకోకుండా.. కార్యక్రమం సజావుగా సాగేలా చూసుకొనే బాధ్యత యాంకర్‌ది. కానీ, ఇటీవల ఓ సీనియర్ చేసిన పనికి ఆమెపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆమె మరెవరో కాదు.. యాంకర్ ఝాన్సీ. సీత (షి ఈజ్ ది హీరో ఆల్వేస్-%ూ×ునాూ%) కార్యక్రమానికి ఝాన్సీ యాంకర్‌గా వ్యవహరించారు. అయితే ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె వల్ల చేదు అనుభవం ఎదురైంది. మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆయన మైక్ ఆఫ్ అయింది. కొంతసేపు ఏ జరుగుతుందో.. ఆయనకు అర్థం కాలేదు. వెంటనే ఝాన్సీ వచ్చి మంత్రికి క్షమాపణ చెప్పి.. నటి శ్రీలీలను వేదిక పైకి ఆహ్వానించారు. అంటే శ్రీలీల కోసం తన ప్రసంగాన్ని అడ్డగించారని శ్రీధర్ బాబుకు అర్థమైంది. దీంతో ఆయన సైలెంట్‌గా ఉన్నారు. శ్రీలీల వేదిక మీదకు వచ్చిన వెంటనే ఆయన నవ్వుతూ పలకరించారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. 'ఒక హీరోయిన్ కోసం సభా మర్యాదను పాటించకుండా.. ఓ మంత్రి స్పీచ్‌ని అడ్డుకుంటారా?' అంటూ యాంకర్ ఝాన్సీపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.